

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal,

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 06 . మంగళవారం ,22 - 09 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

డిసెంబర్ 11 నుంచి 23 వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026: మంత్రి వాకిటి శ్రీహరి



: తెలంగాణలో డిసెంబర్ 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 నిర్వహిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ గేమ్స్‌కు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 21 తెలంగాణలో డిసెంబర్ 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 నిర్వహిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ గేమ్స్‌కు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈరోజు (సోమవారం) ఈ గేమ్స్ ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే, క్రీడా వేదికలు, మౌలిక వసతులపై



ఢిల్లీలో మూడో జాతీయ ఏఎన్‌టీఎఫ్ సదస్సు.. ప్రారంభించనున్న అమిత్ షా

దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఢిల్లీలో రేపు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఏఎన్‌టీఎఫ్ చీఫ్‌ల జాతీయ సదస్సును నిర్వహించనుంది.

ఇంటర్నెట్ డెస్క్: దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్(ఆంటీఖీ) చీఫ్‌ల 3వ జాతీయ సదస్సును రేపు(మంగళవారం) ఢిల్లీలో నిర్వహించనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. దేశంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఇందులో భాగంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి 2026-29 నార్కోటిక్స్ కంట్రోల్ విజన్ డాక్యుమెంట్‌లో నిర్దేశించిన లక్ష్యాలపై సదస్సులో చర్చ జరగనుంది. రాష్ట్రాల్లో అమలవుతున్న చర్యలు, ఎదురవుతున్న సవాళ్లు, సమాచార మార్పిడి, దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పనిచేస్తున్న డ్రగ్ కార్టెల్స్‌ను గుర్తించి, వాటిని ఛేదించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా కొత్త రకాల సింథటిక్ డ్రగ్స్, వాటి తయారీకి ఉపయోగించే సీక్రెట్ ల్యాబొరేటరీస్, అక్రమ సరఫరా నెట్‌వర్క్‌లను గుర్తించి అడ్డుకోవడంపై చర్చించన్నట్టు

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్... శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి

గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ

ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం

నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి,

బేగంపేటలో భారీ చోరీ.. 81 తులాల బంగారం, నగదు అపహరణ



81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు అపహరణ

ఇంట్లో పనిచేసే సిబ్బందిపైనే అనుమానం

ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

హైదరాబాద్‌లోని బేగంపేటలో భారీ చోరీ చోటుచేసుకుంది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమానగర్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ నాయుడు అనే వ్యక్తి ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురయ్యాయి. ఇంట్లో భద్రపరిచిన 81 తులాల బంగారం, రూ. 14.75 లక్షల నగదు కనిపించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే, శ్రీనాథ్ నాయుడు కుటుంబ సభ్యులు తమ ఇంట్లోని అల్మారాలో దాచిన నగదు, నగలు మాయమైనట్లు

ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క



ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 21 ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క (ఏవశ్రీఅస్త్రుఅఖ వీఅఅఱ్‌వతీ శావవీమ్త్రుఎన్ఖు) వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఈరోజు (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్న కడియం శ్రీహరి

కల్వకుంట్ల కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్న

దానం నాగేందర్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు



పార్టీ ఫిరాయింపుల కేసులో దానంను అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు

హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన దానం

దానం పిటిషన్ ను బుధవారం విచారించనున్న సుప్రీంకోర్టు

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పదవి నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన సంచలన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక
22 మంగళవారం - సెప్టెంబర్ -2026

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం: కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్న కడియం శ్రీహరి కల్వకుంట్ల కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నహనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ప్రతినిధులను శాలువాలతో సన్మానించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజాక్షేత్రంలో ఉంటూ రేవంత్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేలా పట్టుదలతో పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. 'కొత్త, పాత' వ్యత్యాసాలు వీడి, కేవలం పార్టీ పేరు చెప్పుకుని తిరిగే సంస్కృతికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.

ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గడిచిన 12 ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క జాతీయ సంస్థనుగానీ, రూ.1000 కోట్ల ప్రాజెక్టునుగానీ మంజూరు చేయకుండా కుల, మత రాజకీయాలతో చిచ్చు పెడుతోందని ఆరోపించారు. మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటూ, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో ఒక్క ఎకరం భూమి కూడా లేదని చూపించిన కల్వకుంట్ల కుటుంబానికి పదేళ్ల పాలన తర్వాత నేడు వందల ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. 2014కి ముందు ఉన్న ఆస్తులు, ప్రస్తుతం ఉన్న సంపదపై తెలంగాణ ప్రజలకు కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని కడియం శ్రీహరి సవాల్ విసిరారు.

దానం నాగేందర్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

పార్టీ ఫిరాయింపుల కేసులో దానంను అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన దానం దానం పిటిషన్ ను బుధవారం విచారించనున్న సుప్రీంకోర్టు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పదవి నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన సంచలన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు సమ్మతించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట దానం నాగేందర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ అంశాన్ని ప్రస్తావించగా, ఈ పిటిషన్‌ను బుధవారం (సెప్టెంబర్ 23) విచారించనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. హైకోర్టు తీర్పు వల్ల ఖైరతాబాద్ స్థానం ఖాళీగా మారి ఉపఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున, హైకోర్టు ఉత్తర్వులపై వెంటనే స్టే విధించాలని దానం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించనున్నారు.గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరపున పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన పాత ఆదేశాలను పక్కనపెట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించడంతో ఈ వివాదం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం మెట్లు ఎక్కింది.

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్... శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన.ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క

ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు.హైదరాబాద్, సెప్టెంబర్ 21 ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క (ఎవశ్రీఖఅస్త్రుఱు వీఅఅఱర్‌వతీ ఎావవ్‌ష్ట్రుఎఎఖు) వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఈరోజు (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నాం..అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహించి యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలను ప్రవేశపెట్టాలని మంత్రి సీతక్క మార్గనిర్దేశం చేశారు. ఆయా గ్రామాల వారీగా అవసరాలు, నిధుల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పించాలని సూచించారు.ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలి..

ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లాల వారీగా మానిటరింగ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు జిల్లాల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ఈ సమావేశాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పర్యటించాలని మంత్రి సీతక్క ఆదేశించారు

బేగంపేటలో భారీ చోరీ.. 81 తులాల బంగారం, నగదు అపహరణ

81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు అపహరణ ఇంట్లో పనిచేసే సిబ్బందిపైనే అనుమానం ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులుహైదరాబాద్‌లోని బేగంపేటలో భారీ చోరీ చోటుచేసుకుంది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమానగర్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ నాయుడు అనే వ్యక్తి ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురయ్యాయి. ఇంట్లో భద్రపరిచిన 81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు కనిపించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే, శ్రీనాథ్ నాయుడు కుటుంబ సభ్యులు తమ ఇంట్లోని అల్మారాలో దాచిన నగదు, నగలు మాయమైనట్లు ఆలస్యంగా గుర్తించారు. వెంటనే పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తమ ఇంట్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీసులకు అందజేశారు.

ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీనాథ్ నాయుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ చోరీకి పాల్పడింది వారేనా లేక ఇతర వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు

డిసెంబర్ 11 నుంచి 23 వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026: మంత్రి వాకిటి శ్రీహరి

:తెలంగాణలో డిసెంబర్ 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 నిర్వహిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ గేమ్స్‌కు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్, సెప్టెంబర్ 21 తెలంగాణలో డిసెంబర్ 11వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 నిర్వహిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి (ఎవశ్రీఖఅస్త్రుఱు వీఅఅఱర్‌వతీ ఎఖఎఱ్ఱ ఎాతీఅష్ట్రుతీఅ) తెలిపారు. ఈ గేమ్స్‌కు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈరోజు (సోమవారం) ఈ గేమ్స్ ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే, క్రీడా వేదికలు, మౌలిక వసతులపై మంత్రి సమీక్షించారు. క్రీడాకారుల వసతి, రవాణా, భద్రతపై ప్రత్యేక దృష్టిసారించామని చెప్పుకొచ్చారు.గ్రామీణ ప్రాంతాల క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తాం..వైద్యం, ఆహారం, పరిశుభ్రత, స్వాగత ఏర్పాట్లపై సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా వచ్చే యువ క్రీడాకారులకు అత్యుత్తమ వసతులు కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిష్ఠకు తగిన స్థాయిలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదకర కుక్కల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలి..

అలాగే, మంత్రి వాకిటి శ్రీహరి అధ్యక్షతన సచివాలయంలో తెలంగాణ జంతు సంక్షేమ బోర్డు తొలి సమావేశం జరిగింది. వీధి కుక్కల నిర్వహణ, కుక్క కాట్ల నివారణపై మంత్రి సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చర్యలపై చర్చించారు. ఆాదీజ రూల్స్--2023 అమలుపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఆాదీజ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ప్రమాదకర కుక్కల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. జంతు సంరక్షణ కేంద్రాలు, అత్యవసర పశువైద్య సేవల మెరుగుదలపై చర్చించినట్లు తెలిపారు.

చిన్నారులు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి..చిన్నారులు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. రహదారి భద్రత, ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. జంతువుల పట్ల చట్టబద్ధంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని మార్గనిర్దేశం చేశారు. పశు సంవర్ధక, మున్సిపల్, పోలీస్, వైద్య శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్, విద్యాశాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు.

ఢిల్లీలో మూడో జాతీయ ఏఎన్‌టీఎఫ్ సదస్సు.. ప్రారంభించనున్న అమిత్ షా

దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఢిల్లీలో రేపు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఏఎన్‌టీఎఫ్ చీఫ్‌ల జాతీయ సదస్సును నిర్వహించనుంది.

ఇంటర్నెట్ డెస్క్: దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్(ఆాచీఖీ) చీఫ్‌ల 3వ జాతీయ సదస్సును రేపు(మంగళవారం) ఢిల్లీలో నిర్వహించనుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. దేశంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఇందులో భాగంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి 2026-29 నార్కోటిక్స్ కంట్రోల్ విజన్ డాక్యుమెంట్‌లో నిర్దేశించిన లక్ష్యాలపై సదస్సులో చర్చ జరగనుంది. రాష్ట్రాల్లో అమలవుతున్న చర్యలు, ఎదురవుతున్న సవాళు, సమాచార మార్పిడి, దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పనిచేస్తున్న డ్రగ్ కార్టెల్స్‌ను గుర్తించి, వాటిని ఛేదించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా కొత్త రకాల సింథటిక్ డ్రగ్స్, వాటి తయారీకి ఉపయోగించే సీక్రెట్ ల్యాబొరేటరీస్, అక్రమ సరఫరా నెట్‌వర్క్‌లను గుర్తించి అడ్డుకోవడంపై చర్చించన్నట్టు తెలుస్తోంది.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని జరుగుతున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణా కూడా సదస్సులో కీలకం కానుంది. డార్క్‌నెట్ ద్వారా జరుగుతున్న డ్రగ్స్ విక్రయాలు, క్రిప్టోకరెన్సీ ఆధారిత లావాదేవీల వంటి నేరాలను గుర్తించడం, వాటిపై సమర్థంగా దర్యాప్తు చేయడం, నిందితుల ఆర్థిక నెట్‌వర్క్‌లను ఛేదించడం వంటివి ఇందులో ఉన్నాయి. 'యునైటెడ్ రిజాల్వ్ - షేర్డ్ రెస్పాన్సిబిలిటీ' అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ సదస్సు.. మాదకద్రవ్యాల నియంత్రణలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంస్థలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.హోంమంత్రి అమిత్ షా.. ఈ సదస్సుతో పాటు లఖ్‌నవూ, డెహ్రాడూన్‌లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(చీజదీ) జోనల్ కాంప్లెక్స్‌లకూ శంకుస్థాపన చేయనున్నారు. మాదకద్రవ్యాలపై నిఘా, దర్యాప్తు, వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ మౌలిక వసతులు కీలక పాత్ర పోషించనున్నాయి. అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఏఎన్‌టీఎఫ్‌కు అవార్డు అందించనున్నారు. అలాగే పునరుద్ధరించిన ఎన్‌సీబీ వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించనున్నారు. ప్రజలకు నార్కోటిక్స్ నియంత్రణ సంబంధిత సమాచారాన్ని మరింత సమర్థంగా అందించేందుకు ఈ వెబ్‌సైట్ ఉపయోగపడనుంది.

అక్టోబర్ 2 గ్రామసభల్లో ఎల్‌నినో యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలు

ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క.....

హైదరాబాద్:(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 22:

ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో ఎదురయ్యే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.ఖైరతాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం మంత్రి సీతక్క పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ 2న నిర్వహించనున్న గ్రామసభలు, ఎల్‌నినో నేపథ్యంలో గ్రామాల వారీగా చేపట్టాల్సిన పనులు, ఈ ఏడాది గ్రామపంచాయతీల్లో అమలు చేయాల్సిన అభివృద్ధి ప్రణాళికపై మంత్రి సమీక్షించారు.

ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, అడిషనల్ కమిషనర్ పి. రవీందర్తో పాటు శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

గ్రామసభల్లో ఎల్‌నినో యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలుఎల్‌నినో తీవ్రత, దాని ప్రభావం గురించి అందరికీ అవగాహన ఉందని మంత్రి సీతక్క తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అసెంబ్లీలో ఇప్పటికే యాక్షన్ ప్లాన్‌పై చర్చించి తీర్మానం చేశామని చెప్పారు.అక్టోబర్ 2న ప్రతిగ్రామపంచాయతీలో నిర్వహించే గ్రామసభల్లో ఎల్‌నినో యాక్షన్ ప్లాన్‌పై చర్చించి, గ్రామస్థాయిలో అవసరమైన చర్యలపై తీర్మానాలు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామానికి అవసరమైన పనులు ఏమిటి? అందుబాటులో ఉన్న నిధులు ఎంత? వచ్చే ఏడాది కాలంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా గ్రామపంచాయతీలకు అందే నిధులు ఎంత? అనే అంశాలపై గ్రామసభల్లో సమగ్రంగా చర్చించి, గ్రామ అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను ఆమోదించాలని మంత్రి సూచించారు.అవసరాలకు అనుగుణంగా.. ప్రాధాన్యత క్రమంలో పనులుప్రతి గ్రామపంచాయతీకి ఒకే రకమైన అభివృద్ధి ప్రణాళిక కాకుండా గ్రామాల వారీగా ఉన్న అవసరాలు, అందుబాటులో ఉన్న నిధులను బట్టి పనులను ఎంపిక చేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.ప్రజలకు అత్యవసరమైన పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాత ఇతర అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు.ఆర్థికంగా, సామాజికంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత సామాజిక ఆస్తులు సృష్టించేలా పనుల ఎంపిక ఉండాలని మంత్రి అన్నారు.ఉపాధి హామీతో గ్రామాల్లో భారీగా పనులుఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది రాష్ట్రంలో సుమారు రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.దీంతో ప్రతి గ్రామపంచాయతీలో సగటున సుమారు రూ.50 లక్షల విలువైన పనులు జరిగే అవకాశం ఉందని చెప్పారు.ఉపాధి హామీ పనులు కోరిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఒకవైపు గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడం, మరోవైపు గ్రామాలకు ఉపయోగపడే శాశ్వత సామాజిక ఆస్తులను సృష్టించడం లక్ష్యంగా పనులు చేపట్టాలని సూచించారు.జలసిరి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలిగ్రామీణ ప్రాంతాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సీతక్క అన్నారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, గ్రామాల్లో నీటి సంరక్షణ, నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలిజిల్లాల వారీగా ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులను ప్రోగ్రామ్ మానిటరింగ్ అధికారులుగా నియమించామని మంత్రి తెలిపారు.వచ్చే రెండు రోజులపాటు ఈ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో పర్యటించాలని, కింది స్థాయి సిబ్బందికి గ్రామసభలు, ఎల్‌నినో యాక్షన్ ప్లాన్, ఉపాధి హామీ పనులు, జలసిరి కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.కేవలం కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించడం కాకుండా.. అధికారులు గ్రామస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని మంత్రి స్పష్టం చేశారు.గ్రామాల వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీ.. మోడల్ పంచాయతీగా రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క తెలిపారు.ప్రజలకు ఉపాధి, గ్రామాలకు మౌలిక వసతులు, నీటి భద్రత, శాశ్వత సామాజిక ఆస్తులు కల్పించేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.గ్రామసభ కేవలం సమావేశం కాదు.. గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వేదిక. ప్రజల అవసరాలు తెలుసుకుని, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి" అని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలిపలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 57

జగిత్యాల, (మణి సాక్షి) కలెక్టరేట్ న్యూస్ సెప్టెంబర్ 22:

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలిజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్





లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, డిఆర్ఓ కె. వై ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

75 ఏళ్లుగా పద్మశాలి గణనాథుడి ఉత్సవాలు

ఉత్తర తెలంగాణలో గణపతి ఉత్సవాలకు జగిత్యాలే తొలి వేదిక: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్...

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 22:

జగిత్యాల పట్టణంలోని 49వ వార్డులో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో పద్మశాలి గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు 75 సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆమె గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, 49వ వార్డులో పద్మశాలి కుటుంబాలు కలిసి గత 75 సంవత్సరాలుగా మూడు తరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. తరతరాలుగా పద్మశాలి సమాజం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు.ఉత్తర తెలంగాణలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు జగిత్యాలలోనే తొలిసారిగా శ్రీకారం చుట్టిన ఘనత ఉందన్నారు. పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఉత్సవాలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.75 ఏళ్లుగా మూడు తరాలుగా కొనసాగుతున్న పద్మశాలి గణనాథుడి ఉత్సవాలు జగిత్యాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్నాయని జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత శ్రీనివాస్, మాజీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గంగాధర్ , కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు మహిళలు అధిక పాల్గొన్నారు.



నిరంతర సాధన తోనే పోలీస్ ఉద్యోగం కల సాకారం.సిద్దిపేట జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 22:

నిరంతర సాధన కఠోర పరిశ్రమ ద్వారానే పోలీసు ఉద్యోగం కల సాకారం అవుతుందని సిద్దిపేట జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా జగిత్యాలలో గత 45 రోజులుగా నిర్వహింపబడుతున్నపోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ ఉచిత శిక్షణ ముగింపు సందర్భంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలంటే శారీరక ఫిట్నెస్ తో పాటు రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందన్నారు. సేవా భారతి ద్వారా గత 45 రోజులుగా ఉచితంగా ఏర్పాటుచేసిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్ మాట్లాడుతూ పోలీస్, రక్షణ రంగంలో ఉద్యోగం సాధించడం దేశసేవ తో సమానమని అన్నారు. ఒక 45 రోజులుగా సేవ భారతి ఆధ్వర్యంలో నిష్ణాతులైన ఊటీ పరీక్షలో విజయం సాధించే విధంగా అన్ని పాఠ్యాంశాలను బోధించడంతోపాటు శారీరక పరీక్షలో ఉత్తీర్ణతసాధించేవిధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పరీక్షకు మరో 60 రోజులు ఉన్నందున ఈ రెండు నెలల సమయాన్ని వృధా చేయకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇక్కడ నేర్పిన సమయపాలన, క్రమశిక్షణను తమ జీవితాలకు అన్వయించుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్,





సేవాభారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం, వాల్మీకి ఆవాసం అధ్యక్షులు పురుషోత్తం, ఆదిలాబాద్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి,ఆవాస కమిటీ సభ్యులు అశోక్ రావు,బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పాపాల చిట్టా బయట పెడతాం.. ప్రజల్లో దోషులుగా నిలబెడతాం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.....

పెద్దపల్లి జిల్లా/ధర్మారం (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 22:

రానున్న రెండేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేసిన అవినీతి చిట్టాలు బయటపెట్టి ప్రజల ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మాజీ మంత్రి హరీష్, రావు, కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ లను దోషులుగా నిలబెడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రం కేంద్రంలో పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతిని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు దళితులు ధర్నా చేస్తే పసుపు నీళ్లతో శుద్ధిచేసిన సంఘటనపై నేటి వరకు కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్న అసైన్మెంట్ భూముల బాగోతాన్ని బయటపెట్టి పేద దళితులకు పంపిణీ చేస్తున్న మంత్రి తెలిపారు. 10ఏళ్ళు అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. రానున్న రెండేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో జరిగింది అవినీతిని ప్రజల ముందు ఉంచి బీఆర్ఎస్ నాయకులను దోషులుగా నిలబెడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
ఈ కార్యక్రమంలో ధర్మారం మండల పార్టీ అధ్యక్షుడు రూప్ల నాయక్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, అంజన్న, ఉదయ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుట్టను చదును చేసి స్కూల్ నిర్మించాలనే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి కలెక్టర్‌కు మోరపల్లి గ్రామ ప్రజల వినతి..

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 22:

జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి, గ్రామ శివారులోని మోరపల్లి గుట్ట సర్వే నంబర్ 154 లో(8 ఎకరాలు), గుట్టను స్కూల్ నిర్మాణం కోసం చదును చేసే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ స్కూల్ నిర్మాణాన్ని తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని, కానీ స్థల ఎంపిక విషయంలోనే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు.సుమారు 50 అడుగుల ఎత్తు ఉన్న ఈ గుట్టను ప్రోక్లెయిన్‌లతో చదును చేయడానికి, బ్లాస్టింగ్ మిషన్లతో రాళ్లను పగలగొట్టి పిల్లర్ల పుటింగ్స్ వేయడానికి దాదాపు రూ. 25 కోట్ల అదనపు ఖర్చు అవుతుందని, ఇది స్పష్టంగా ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని గ్రామస్తులు ఆరోపించారు. ఇదే మొత్తంతో రోడ్డు ఫేసింగ్‌లోనే 25 ఎకరాల సమతల భూమి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ గుట్టను తొలగించే క్రమంలో దాదాపు లక్ష చెట్లను నరకాల్సి వస్తుందని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలగడమే కాకుండా భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే ప్రమాదం





ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మోరపల్లి గ్రామానికి మిగిలి ఉన్న ఏకైక గ్రామ ఆస్తి ఈ గుట్ట ప్రాంతమేనని, తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న తమ ఊరి ఆస్తిని స్కూల్ పేరుతో నాశనం చేయడం తగదని వాపోయారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అదనపు ఖర్చు లేని అనువైన ప్రభుత్వ సమతల భూములు ఖాళీగా ఉన్నాయని, భావి తరాల భవిష్యత్తును, ప్రకృతిని, ప్రభుత్వ ధనాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి స్కూల్‌ను వేరే సమతల ప్రదేశానికి మార్చాలని మోరపల్లి, గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ ఆగునూరి గంగరాజాం, మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్, దమ్మ లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి దొంగ మోహన్ రెడ్డి, నాయకులు దుమల దేవయ్య, అబ్దుల్లా,బేతి రాంమోహన్ రెడ్డి, కన్నవేణి అమరేందర్ రెడ్డి,ఎడమల నారాయణ రెడ్డి దీకొండ రమేష్, తురగ జైపాల్, కాలగిరి తిరుపతి రెడ్డి,ఎడమల రాజిరెడ్డి, ఎడమల మల్లారెడ్డి,బోల్లె వంశి తదితరులు ఉన్నారు.



టీపీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా రొట్టె శ్రీనివాస్...

జగిత్యాల (మనీ సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 22:

టీపీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా రొట్టె శ్రీనివాస్ నియమితులయ్యారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ ఎంపీయూపీఎస్ లో హిందీ పండిట్ గా పనిచేస్తున్న ఆయనకు టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి సోమవారం నియామక పత్రం అందజేశారు.

ధర్మపురిలో జరిగిన సమావేశంలో పెండింగ్ డీఏలు, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని హర్ష వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పాతూరి రాజిరెడ్డి, చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్....

కోరుట్ల, (మణి సాక్షి) న్యూస్ ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 22:

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్ పాల్గొని బాపూజీకి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డా. పేట భాస్కర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మచ్చలేని మహానాయకుడని, స్వాతంత్ర్య సమరం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. పదవుల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని సైతం వదులుకుని తెలంగాణ కోసం పోరాటం కొనసాగించారు. బడుగు, బలహీన వర్గాలు, చేనేత కార్మికుల సమస్యలపై ఆయన విశేషంగా కృషి చేశారు. తెలంగాణ ఉద్యమానికి తన నివాసమైన జలదృశ్యాన్ని వేదికగా అందించిన ఆయన పాత్ర తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదని అన్నారు.



వర్ధంతి సందర్భంగా బాపూజీని స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలైన సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని డా. పేట భాస్కర్ పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం కూడా చేనేత రంగంలో ఆయన సేవలను గుర్తిస్తూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి



కులోన్నతి సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, పద్మశాలి సంఘం నేతలు గుడ్ల మనోహర్, ఆడెపు మధు, ప్రజా సంఘాల నాయకులు గుండేటి రవి, సుతారి రాములు, కుంచెం శంకర్, గుమ్మడి రమేష్ పసుల కృష్ణ ప్రసాద్, తిప్పిరి గంగాధర్ తో పాటు పలువురు నాయకులు, ప్రతినిధులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గణేశ్ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

సమాజంలో సమానత్వం, గౌరవం, వివక్ష రహిత వాతావరణానికి పోలీసుల వినూత్న ముందడుగు

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 22:

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించిన ఎస్పీ గణేశ్ నిమజ్జనోత్సవ బందోబస్తులో ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించనున్న 17 మంది ట్రాన్స్‌జెండర్లకు టీ-షర్ట్‌లను అందజేశారు.అనంతరం వారికి విధుల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు, మార్గదర్శకాలను అందించారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు, గణేష్ విగ్రహాలు తరలివచ్చే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ సిబ్బందితో కలిసి ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్‌జెండర్లను భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి గౌరవం, మర్యాద, సమానత్వం కల్పించాలనే సానుకూల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం లభించాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి బాధ్యతాయుతమైన విధుల్లో వారు పోలీస్ సిబ్బందితో కలిసి పనిచేయడం అభినందనీయమని తెలిపారు.జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టిందని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.గణేశ్ నిమజ్జనోత్సవానికి వచ్చే భక్తులు, ప్రజలు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ పురుషోత్తం రెడ్డి,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాన్స్‌జెండర్ల పాల్గొన్నారు.



ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించి పకడ్బందీగా విచారణ చేపట్టాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.ప్రతి ఓటరుకు నోటీసు అందేలా చర్యలు తీసుకోవాలి

- విచారణ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి..

జగిత్యాల, సెప్టెంబర్ :22ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, వారితో పకడ్బందీగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు.సమీక్షిత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,

ఫారమ్ 6, 7 మరియు 8ల పరిష్కారాన్ని చివరి నిమిషం వరకు వాయిదా వేయకుండా తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు.

నామ్ 25 లోపు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని ఆఖరి 10 రోజులు చివరి క్షణం సవరణల కొరకు కేటాయించాలని కోరారు.ఫారం 6 తో డిక్లరేషన్ ఫారం తప్పకుండా ఇవ్వడం తప్పనిసరి అని నోటీస్ లు బి ఎల్ ఓ లు మాత్రమే పంపిణీ చెయ్యాలని బి ఎల్ ఏ. లని పంపిణీలో పాల్గొననివ్వద్దు అని ఆదేశించారు.వయో వృద్ధులకు, అంగ వైకల్యం



కలవారు విదేశాల్లో లో ఉన్న వారి తరపున వారీ కుటుంబ సభ్యులు హియరింగ్ కి హాజరయ్యి సంబంధిత డాక్యుమెంట్స్ ఇవ్వగలరని తెలిజేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు



చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు.

అక్టోబర్ 25 గడువును దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, చివరి దశలో పనులు పేరుకుపోకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ .లత, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, ఎన్నికల అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళి

జగిత్యాల/గొల్లపల్లి,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 22:

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను మండలంలోని రంగదాముని పల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కుల బాంధవులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనను 'తెలంగాణ జాతిపిత'గా ప్రకటించి సముచితంగా గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వరంగల్ పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుంటుకుల మహేందర్, ఉప సర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, నాయకులు పెద్దూరి తిరుపతి, జక్కుల మల్లేశం, భోగ ప్రశాంత్, రాపల్లి శ్రీహరి, మాటేటి రమణ, పతి, నడిమిట్ల రాజేశం, రాపల్లి కైలాసం, మాటేటి శ్రీను, నడిమెట్ల సత్తయ్య, పెద్దూరి ప్రభాకర్, పెద్దూరి శంకరయ్య, పెద్దూరి సంతోష్, నడిమెట్ల రవి, మాటేటి భీమరాజు, ఓల్లాల శివ, పెద్దూరి కుమారస్వామి తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.



పట్టణ పేదల సొంతింటి కలకు తొలి అడుగు

ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన

రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో నిర్మాణ పనులకు శ్రీకారంలిపేదవాడి ఆత్మగౌరవమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యంపైరవీలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే బోనాలు ఎత్తించేలా పనులు పూర్తి చేస్తాం

ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు సొంత ఇళ్లు.. ఉచిత రిజిస్ట్రేషన్‌తో హక్కులుమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.....హైదరాబాద్ర (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 22 హైదర మహానగరంలోని క్యూర్ పరిధిలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలోని మల్కం చెరువు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి.మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.పేదలను నగరానికి దూరంగా తరలించడం కాకుండా, ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని, పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే లక్ష్యమని అన్నారు.హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసాకల్పిస్తోందన్నారుఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు.లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ఎంపికలను పబ్లిక్‌గా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు.ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు.ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు."ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండో విడత, మూడో విడత, నాలుగో విడత, ఐదో విడతగా కూడా ఇళ్లు నిర్మిస్తాం. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తాం" అని మంత్రి హామీ ఇచ్చారు.ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను



వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని అన్నారు.ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్ధిదారులు తమ ఇల్లు ఎలా కడుతున్నారో మీ కళ్ల ముందే మీరు చూసుకోవచ్చు. వారానికి ఒకసారి వచ్చి నిర్మాణ పనులను పరిశీలించండి. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు..ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు.. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి" అని మంత్రి కోరారు. గతంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నగరానికి 30--40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన విధానాలకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డునే పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని మంత్రి అన్నారు.పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదల ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు, అమలు చేసిన పనులపై ప్రజలే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.